PJ
(ప్రజాజ్వాల)
NEWS
WEB CHANNEL

Prajajwa a@gmai .com

RNI.NO.APTEL 2010/33400 77318 74628

# ప్రజాజ్వాల

తెలుగు దినపత్రిక

సంపుటి 15 సంచిక 363 28 మే 2026 సబ్ ఎడిటర్: అప్పికొండ భవాని ప్రచురణ కేంద్రం : విశాఖపట్నం పేజీలు :4 వెల : 2 /-

విలేకరులు

రాష్టంలోని అన్ని
జిల్లాలు,మండల
పరిధిలో
పనిచేయుటక

77318 74628

# మహానాడు వేడుకలు

## ఎన్టీఆర్‌కు నివాళులు.. 'జై తెలుగుదేశం' నినాదాలతో ప్రసంగం..

### మహానాడు సందర్భంగా టీడీపీ జెండాను ఆవిష్కరించిన చంద్రబాబు

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన అధినేత, లోకేశ్

ఈసారి హైబ్రిడ్ పద్ధతిలో మహానాడు నిర్వహిస్తున్నామని వెల్లడి

ఎన్నికల యుద్ధం వల్లే ఈ నిర్ణయమన్న ముఖ్యమంత్రి

మోడల్ మారినా.. మహానాడు విధానం మారలేదని స్పష్టీకరణ

మంగళగిరి

2



## మహారాష్ట్ర సీఎంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ

తుమ్మిడిహట్టిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామన్న రేవంత్ రెడ్డి

చర్చల కోసం సమయమివ్వాలని లేఖలో విజ్ఞప్తి

ఎఫ్ఆర్ఎల్ పెరిగినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువ ఉంటుందని వెల్లడి

తెలంగాణ



2

## హైదరాబాద్‌లో హైడ్రా భారీ ఆపరేషన్.. ఒక్కరోజులోనే రూ.4,117 కోట్ల విలువైన భూములకు విముక్తి

కోకాపేట, ఖానామెట్ ప్రాంతాల్లోని చెరువు కబ్జాలను అడ్డుకున్న హైడ్రా

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలు చేపట్టిన అక్రమ నిర్మాణాల బట్టబయలు

ఒక్క కోకాపేటలోనే రూ.3,000 కోట్లకు పైగా విలువైన భూములకు విముక్తి

కబ్జాకు గురైన చెరువులను, రోడ్డు స్థలాలను స్వాధీనం చేసుకుని కంచె ఏర్పాటు

హైదరాబాద్



2

## వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని నిలబెట్టాం: మహానాడులో సీఎం చంద్రబాబు




గత పాలకులు ధ్వంసం చేసిన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం గట్టెక్కించిందన్న చంద్రబాబు

పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని హామీ

రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఏటా రూ.14 వేలు అందిస్తున్నామని వెల్లడి

మంగళగిరి

2

## ఆడబిడ్డల వల్లే విజయం.. ఇది మహిళా మహానాడు: చంద్రబాబు

ఇటీవలి విజయాన్ని దృష్టిలో ఉంచుకుని మహానాడును మహిళలకు అంకితం చేస్తున్నామన్న చంద్రబాబు

'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నామని వెల్లడి

ఏఐ, ఏరోస్పేస్ వంటి రంగాలతో ఏపీని గ్లోబల్ టెక్ హబ్‌గా మారుస్తామని హామీ

మంగళగిరి

మెగా డీఎస్సీ, పోలీస్ నియామకాలతో యువతకు ఉద్యోగ భరోసా కల్పించామన్న సీఎం వచ్చే ఎన్నికల కోసం కాదు, భావితరాల కోసమే తమ ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టీకరణ ఇటీవలి ఎన్నికల విజయంలో మహిళలు కీలక పాత్ర పోషించారని, అందుకే ఈ మహానాడును వారికి అంకితం చేస్తూ 'మహిళా మహానాడు'గా

2



## మెగా డీఎస్సీపై దుష్ప్రచారం చేసేవారిపై క్రిమినల్ కేసులు..

### పరువు నష్టం నోటీసులు: ఏపీ విద్యాశాఖ హెచ్చరిక

నిరాధార ఆరోపణలు చేసినవారు క్షమాపణ చెప్పాలని డిమాండ్

15,941 పోస్టుల భర్తీ అత్యంత పారదర్శకంగా జరిగిందన్న ప్రభుత్వం

పేపర్ లీక్, అక్రమ ఎంపికల ఆరోపణలను ఖండించిన విద్యాశాఖ

అభ్యర్థులు తప్పుడు వార్తలను నమ్మి ఆందోళన చెందవద్దని సూచన

అమరావతి

ఏపీలో గతేడాది నిర్వహించిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలకు పాఠశాల విద్యాశాఖ




2

## అక్రమ వలసదారులే లక్ష్యం.. ఉన్నత స్థాయి కమిటీని వేసిన కేంద్రం

అక్రమ వలసల వల్ల జనాభా మార్పులపై కేంద్ర ప్రభుత్వం దృష్టి


సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు

వలసలు దేశ సార్వభౌమత్వానికి ముప్పుగా పరిణమించాయని కేంద్రం ఆందోళన

ప్రతి చొరబాటుదారుడిని గుర్తించి దేశం దాటిస్తామన్న అమిత్ షా

ఢిల్లీ

దేశవ్యాప్తంగా అక్రమ వలసలు, చొరబాట్ల కారణంగా జనాభా నిష్పత్తిలో వస్తున్న మార్పులపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మార్పులను నిశితంగా పరిశీలించి, పరిష్కారాలు సూచించేందుకు సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ప్రకాశ్ ప్రభాకర్ నావ్లేకర్ అధ్యక్షతన ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. అక్రమ వలసలు దేశ సార్వభౌమాధికారానికి, అంతర్గత భద్రతకు పెను సవాల్‌గా మారాయని కేంద్రం పేర్కొంది.



ఈ విషయంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ.. చట్టవిరుద్ధ వలసల వల్ల జరుగుతున్న జనాభా మార్పులు దేశ భద్రతకు, గిరిజనుల ఉనికికి ముప్పుగా పరిణమించాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి అక్రమ వలసదారుడిని గుర్తించి దేశం దాటించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సరిహద్దుల్లో చొరబాట్లను నిరోధించే పూర్తి బాధ్యత బీఎస్ఎఫ్‌పై ఉందని గుర్తుచేశారు.

2

## దేశంలో ప్రకంపనలు రేపుతున్న 'కాక్రోచ్ జనతా పార్టీ'.. సోషల్ మీడియాలో డిజిటల్ తిరుగుబాటు!

'కాక్రోచ్ జనతా పార్టీ' పేరిట డిజిటల్ నిరసన

సీజేఐ వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో ఉద్యమం

నిరుద్యోగం, పేపర్ లీక్‌లపై యువత తీవ్ర ఆగ్రహం

విదేశీ నిధులతో జరుగుతున్న తిరుగుబాటుగా కేంద్రం ఆరోపణ

పాలకుల ఇమేజ్‌ను దెబ్బతీస్తున్న మీమ్ కల్చర్

ఢిల్లీ

2



# మహానాడు వేడుకలు

తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో చంద్రబాబుతో పాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్, పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ, రాష్ట్ర కమిటీల సభ్యులు కూడా పాల్గొని ఎన్టీఆర్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ఆ తర్వాత 'జై తెలుగుదేశం' అంటూ నినాదాలు ఇస్తూ చంద్రబాబు తన ప్రసంగాన్ని ప్రారంభించారు. పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

ఇటీవల జరిగిన ఎన్నికలను 'యుద్ధం'గా అభివర్ణించిన చంద్రబాబు, దాని కారణంగానే ఈసారి మహానాడును హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించుకుంటున్నామని తెలిపారు. "సమావేశం మోడల్ మారిందే తప్ప.. మహానాడు విధానం, స్ఫూర్తి మారలేదు" అని ఆయన స్పష్టం చేశారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగానే ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

## హైదరాబాద్‌లో హైడ్రా భారీ ఆపరేషన్.. ఒక్కరోజులోనే రూ.4,117 కోట్ల విలువైన భూములకు విముక్తి

హైదరాబాద్ మహానగరంలో అత్యంత ఖరీదైన ఐటీ కారిడార్, కోకాపేట పరిసరాల్లో ప్రభుత్వ భూములు, చెరువులను కబ్జా చేస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియాపై 'హైడ్రా' ఉక్కుపాదం మోపింది. మార్కెట్‌లో ఎకరం రూ.150 కోట్లకు పైగా పలికే ఈ ప్రాంతాల్లో బడా రియల్టర్లు పక్కా ప్రణాళికతో సాగిస్తున్న భూదందాకు అడ్డుకట్ట వేసింది. నిన్న నగరం నలువైపులా ఏకకాలంలో భారీ ఆపరేషన్ నిర్వహించి, సుమారు రూ.4,117 కోట్ల విలువైన ప్రభుత్వ, చెరువు శిఖం భూములను స్వాధీనం చేసుకుంది. ఆక్రమణలను తొలగించి, ఆ భూముల చుట్టూ రక్షణ కంచెలను ఏర్పాటు చేసింది.

కోకాపేటలో బట్టబయలైన బడా సంస్థల అక్రమాలు

ఈ ఆపరేషన్‌లో భాగంగా కోకాపేటలో ప్రముఖ స్థిరాస్తి సంస్థలు సాగిస్తున్న అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. కొత్తచెరువు పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) పరిధిలోని 1.09 ఎకరాల భూమిని ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఆక్రమించుకుంది. 'గోల్డ్‌ఫిష్ కాలనీ' పేరుతో అక్కడ విల్లాలను నిర్మించడమే కాకుండా మిగిలిన చెరువు భాగాన్ని మట్టితో పూడ్చివేసి నివాసితుల కోసం లగ్జరీ గార్డెన్లు, బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులు నిర్మించింది. స్థానికులు ప్రజావాణిలో చేసిన ఫిర్యాదుల ఆధారంగా దర్యాప్తు చేపట్టిన హైడ్రా అధికారులు, అది చెరువు భూమి అని నిర్ధారించుకుని అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఇదే ప్రాంతంలోని పెద్దచెరువు పరిధిలో బహుళ అంతస్తుల భవనాల కోసం ఆక్రమించిన సుమారు 22 ఎకరాల స్థలాన్ని కూడా అధికారులు కాపాడారు. ఒక్క కోకాపేటలోనే స్వాధీనం చేసుకున్న భూముల విలువ రూ.3,000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా.

మ్యాప్ నుంచే చెరువును మాయం చేసే కుట్ర భగ్నం

మరోవైపు శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లోని ఈదులకుంట చెరువును ఏకంగా మ్యాప్ నుంచే తొలగించేందుకు జరిగిన భారీ కుట్రను హైడ్రా భగ్నం చేసింది. తమ్మిడికుంట చెరువు నిండినప్పుడు వచ్చే వరద నీటి కాలువను కబ్జాదారులు దారి మళ్లించి, చెరువు ఎండిపోయేలా చేశారు. ఆ తర్వాత ఆ స్థలంలో భారీ ఆకాశహర్మ్యాలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు కూడా విచారణలో ఉంది. హైడ్రా అధికారులు శాటిలైట్ చిత్రాలు, పాత ఎఫ్‌టీఎల్ రికార్డుల ఆధారంగా 6.50 ఎకరాల చెరువు స్థలాన్ని గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ రూ.600 కోట్లు. దీనికి ఆనుకుని ఉన్న రూ.500 కోట్ల విలువైన 5.16 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా అధికారులు కాపాడారు.

రోడ్డు స్థలాన్నీ వదలని కబ్జాదారు

భరత్‌నగర్-హఫీజ్‌పేట్ మార్గంలోనూ మరో కబ్జా వెలుగు చూసింది. రోడ్డు విస్తరణ కోసం జీహెచ్ఎంసీ భూసేకరణ చేసి, పరిహారం చెల్లించినప్పటికీ.. ఓ భూయజమాని 1700 గజాల స్థలాన్ని అప్పగించకుండా దానిపై కార్యాలయం, గోశాల నిర్మించాడు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో ఫిర్యాదులు అందాయి. స్పందించిన హైడ్రా అధికారులు ఆ అక్రమ నిర్మాణాలను కూల్చివేసి రూ.17 కోట్ల విలువైన స్థలాన్ని రోడ్డు విస్తరణకు అప్పగించారు. ఈ మెగా ఆపరేషన్‌తో భూకబ్జాదారులకు ప్రభుత్వం స్పష్టమైన హెచ్చరికలు పంపినట్లయింది

## వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని నిలబెట్టాం: మహానాడులో సీఎం చంద్రబాబు

ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డులు ఇస్తామన్న సీబీఎన్

రాజధానిపై వైసీపీకి విజన్ లేదు, అడ్డగోలు వ్యాఖ్యలు చేస్తున్నారంటూ మండిపాటు

మహానాడు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. గత పాలకులు ధ్వంసం చేసిన రాష్ట్రాన్ని, దాని బ్రాండ్‌ను తమ కూటమి ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించిందని అన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించి నిలబెట్టామని ఆయన స్పష్టం చేశారు.

సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ.. రూ.63 వేల కోట్లను పెన్షన్లకే కేటాయించామని, ఇది ఒక రికార్డు అని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు రూ.7,500 మాత్రమే ఇచ్చి నిర్వీర్యం చేస్తే, తమ ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' కింద ఏటా రూ.14 వేలు అందిస్తోందని గుర్తుచేశారు. ఆక్వా రైతులకు జూన్ 1 నుంచి యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ ఇవ్వాలని ఆదేశించినట్లు చెప్పారు. మత్స్యకారులకు అండగా 200 మెకనైజ్డ్ బోట్లను రూ.240 కోట్ల సబ్సిడీతో అందిస్తున్నామని, దివ్యాంగులకు 'దివ్యాంగ శక్తి' పేరిట ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని వివరించారు.

ఇక సాగునీటి ప్రాజెక్టుల ప్రాధాన్యతను వివరిస్తూ.. పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ధ్వంసమైన డయాఫ్రామ్ వాల్‌ను వెయ్యి కోట్లతో తిరిగి నిర్మించామని తెలిపారు. హంద్రీనీవా ద్వారా కుప్పం వరకు నీళ్లు తీసుకెళ్లామని, వెలిగొండ ఫేజ్-1 కూడా పూర్తి చేస్తామని ప్రకటించారు.

ఆరోగ్య రంగంలో 'సంజీవని' ప్రాజెక్టుతో వినూత్న మార్పులు తీసుకొస్తున్నామని, ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ హెల్త్ రికార్డుల కార్యక్రమం అమలు చేస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజధానిపై వైసీపీకి ఓ విజన్ లేదని, విషం కక్కడమే తెలుసని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు అని చెప్పి, ఇప్పుడు ప్రతిపక్షంలో 'మావిగన్' అంటున్నారని, వారిని ఏమనాలో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. అభివృద్ధి చేసి సంపద సృష్టించలేని వారికి సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదని ఆయన వ్యాఖ్యానించారు.

## ఆడబిడ్డల వల్లే విజయం.. ఇది మహిళా మహానాడు: చంద్రబాబు

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. తుమ్మిడిహట్టి బ్యారేజీ అంశంపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆ లేఖలో పేర్కొన్నారు. చర్చల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులకు సమయం ఇవ్వాలని, సమావేశానికి తేదీని ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు.

తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకు 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌కు మహారాష్ట్ర ప్రభుత్వం గతంలో అంగీకరించిందని గుర్తు చేశారు. కానీ దీంతో ఉత్తర తెలంగాణ నీటి అవసరాలు తీరవని పేర్కొన్నారు. ఎఫ్ఆర్ఎల్ పెరిగితేనే గ్రావిటీ ద్వారా తెలంగాణకు నీళ్లు వస్తాయని తెలిపారు. ఎఫ్ఆర్ఎల్ పెంచినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువగానే ఉంటుందని పేర్కొన్నారు.

కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి భేటీ

కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్ గా భేటీ అయ్యారు. అమెండెడ్ భారత్ నెట్ ప్రోగ్రాం కింద తెలంగాణలో టీ-ఫైబర్ ప్రాజెక్టు అమలుపై చర్చించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి పలు కీలక అంశాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి బలమైన హైస్పీడ్ ఇంటర్నెట్ అందించాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది.

అమెండెడ్ భారత్ నెట్ ప్రోగ్రాం అమలుకు సంబంధిత ఒప్పందాన్ని త్వరితగతిన కుదుర్చుకోవడం, పెండింగ్‌లో ఉన్న నిధుల విడుదల వేగవంతం తదితర అంశాలపై చర్చించారు. మండలం నుంచి గ్రామ పంచాయతీ రింగ్ నెట్ వర్క్ ఆస్తులను డిజిటల్ భారత్ నిధికి బదిలీ చేసేందుకు స్పష్టమైన విధానం ఏర్పాటు చేయడంపై వారు చర్చించారు. తెలంగాణ విజ్ఞప్తులపై సింధియా సానుకూలంగా స్పందించారు. కేంద్రం సహకరిస్తుందని హామీ ఇచ్చారు.

## ఆడబిడ్డల వల్లే విజయం.. ఇది మహిళా మహానాడు: చంద్రబాబు

ప్రకటిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వర్చువల్ విధానంలో జరిగిన మహానాడు సభలో ఆయన మాట్లాడుతూ, మహిళలు, యువత భవిష్యత్తే తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు.

మహిళల ఆర్థిక స్వావలంబన కోసం 'స్త్రీ శక్తి' ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 'దీపం 2.0' కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చంద్రబాబు వివరించారు. రానున్న రోజుల్లో 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.

యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జెన్ జీ, జెన్ ఆల్ఫా తరం ఆలోచనలకు అనుగుణంగా విధానాలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఏఐ, ఏరోస్పేస్, సెమీ కండక్టర్స్ వంటి ఆధునిక రంగాలకు ఆంధ్రప్రదేశ్‌ను చిరునామాగా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' స్థానంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తున్నామని, దీని ద్వారానే 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని అన్నారు. ఫైటర్ జెట్, బుల్లెట్ మోటార్‌సైకిల్ వంటి ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇచ్చామని గుర్తుచేశారు.

కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టులను, 5,757 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేసిందని చంద్రబాబు వెల్లడించారు. తమ పార్టీ వచ్చే ఎన్నికల కోసం కాకుండా, వచ్చే తరాల భవిష్యత్తు కోసం పనిచేస్తుందని పునరుద్ఘాటించారు. ఆకాశమే హద్దుగా అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు.

## మెగా డీఎస్సీపై దుష్ప్రచారం చేసేవారిపై క్రిమినల్ కేసులు..

సిద్ధమైంది. నిరాధార ఆరోపణలతో సమాజంలో గందరగోళం సృష్టిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు, పరువు నష్టం నోటీసులు జారీ చేయనున్నట్లు ఒక ప్రకటనలో తీవ్రంగా హెచ్చరించింది. తప్పుడు ప్రచారం చేసిన మీడియా, సోషల్ మీడియా, పలువురు వ్యక్తులు తక్షణమే విద్యాశాఖకు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది.

మెగా డీఎస్సీ-2025 నియామక ప్రక్రియ వంద శాతం పారదర్శకంగా జరిగిందని, అభ్యర్థులు ఎలాంటి వదంతులను నమ్మవద్దని విద్యాశాఖ స్పష్టం చేసింది. "రాష్ట్రంలో మొత్తం 15,941 పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రభుత్వ ఉత్తర్వులు, నియామక నిబంధనలతో పాటు రిజర్వేషన్ విధానాలకు అనుగుణంగానే జరిగింది. ముఖ్యంగా హారిజాంటల్ రిజర్వేషన్ అమలుపై కనీస అవగాహన లేకుండా కొందరు ఆరోపణలు చేస్తున్నారు. ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని, మెరిట్ జాబితాలు ప్రచురించలేదని, అక్రమ ఎంపికలు జరిగాయని ఎలాంటి ఆధారాలు లేకుండా అసత్య ప్రచారం చేస్తున్నారు" అని విద్యాశాఖ తన ప్రకటనలో పేర్కొంది.

ప్రతి దశలోనూ పారదర్శకత, డిజిటల్ భద్రత, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని పటిష్ఠంగా అమలు చేశామని ప్రభుత్వం పేర్కొంది. మెరిట్, ఎంపిక జాబితాలతో పాటు అన్ని వివరాలను నోటిఫై చేసిన విధానం ప్రకారమే పారదర్శకంగా ప్రచురించామని, ఎంపిక ప్రక్రియ మొత్తం కేవలం మెరిట్, రిజర్వేషన్ రోస్టర్ ఆధారంగా అత్యంత సురక్షితమైన డిజిటల్ విధానంలోనే నిర్వహించామని వివరించింది.

ఈ అబద్ధపు ప్రచారాలు అభ్యర్థుల్లో అనవసర ఆందోళనలు రేకెత్తించడమే కాకుండా విద్యాశాఖ ప్రతిష్టకు, నియామక ప్రక్రియ విశ్వసనీయతకు భంగం కలిగిస్తున్నాయని, దీనిని తీవ్రంగా పరిగణిస్తున్నామని తెలిపింది. ప్రభుత్వం చేపట్టే అన్ని నియామక ప్రక్రియల్లో పారదర్శకత, నిష్పక్షపాతానికి కట్టుబడి ఉంటామని, అభ్యర్థులు ఇలాంటి తప్పుడు వార్తలను నమ్మి ఆందోళన చెందవద్దని పాఠశాల విద్యాశాఖ సూచించింది.


## దేశంలో ప్రకంపనలు రేపుతున్న 'కాక్రోచ్ జనతా పార్టీ'.. సోషల్ మీడియాలో డిజిటల్ తిరుగుబాటు!

భారతదేశ రాజకీయ ముఖచిత్రంలో 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) అనే ఒక సరికొత్త సోషల్ మీడియా ఉద్యమం పాలకులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. గతంలో జర్నలిస్టుల మనుగడను పిడుగులకైనా తట్టుకునే బొద్దింకలతో పోల్చేవారు. కానీ నేడు అదే బొద్దింక అధికార పీఠాలపై నిరసన తెలపడానికి యువతకు ఒక బలమైన రాజకీయ చిహ్నంగా మారింది. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడి, ప్రతిపక్షాలు చేష్టలుడిగిన వేళ.. ఈ శూన్యంలోంచి ఒక సరికొత్త డిజిటల్ తిరుగుబాటు పుట్టుకొచ్చింది.

అమెరికా యూనివర్సిటీలో ఉండే ఒక సాధారణ కమ్యూనికేషన్ స్ట్రాటజిస్ట్ అభిజీత్ దిప్కే ప్రారంభించిన ఈ వ్యంగ్య ఉద్యమం.. ఇటు అధికార శ్రేణుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) దేశంలోని నిరుద్యోగ యువతను ఉద్దేశించి చేసిన 'బొద్దింక' వ్యాఖ్యలే ఈ తిరుగుబాటుకు కారణమయ్యాయి. తమను హేళన చేసినట్లు భావించిన లక్షలాది మంది నిరుద్యోగ యువత ఈ 'కాక్రోచ్

# నలభైలలో సంగీతం నేర్చుకోవడం మీమెదడులో ఆశ్చర్యకరమైన మార్పులు...

## రచయిత అనిలా రవిచంద్ర



గోకవరం ,27మే(ప్రజా జ్వాల)
వయోజన దశలో సంగీతం నేర్చుకోవడం కేవలం ఒక కాలక్షేపం మాత్రమే కాదు ఇది మెదడుకు పునరుత్తేజం కలిగించడానికి, ఒత్తిడిని తగ్గించడానికి, మరియు మతిమరుపు (డిమెన్షియా) వంటి వ్యాధులను నివారించడానికి ఒక శాస్త్రీయ మార్గం. ప్రారంభించడానికి ఎప్పుడూ ఆలస్యం కాదని న్యూరోసైన్స్ నొక్కి చెబుతోందన్నారు రచయిత అనిలా రవిచంద్ర. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ

నలభై ఏళ్లు రాగానే చాలా మంది మనసులో ఒక ప్రశ్న తలెత్తుతుంది ఇదంతా నేర్చుకోవడానికి చాలా ఆలస్యమైపోయిందా. ముఖ్యంగా సంగీతం విషయంలో కానీ న్యూరోసైంటిస్టులు ఇలా అంటున్నారు: లేదు, ఆలస్యం ఏమీ లేదు!

మధ్యవయస్సులో ఒక సంగీత వాయిద్యాన్ని వాయించడం నేర్చుకోవడం లేదా పాడే సామర్థ్యాన్ని సంపాదించుకోవడం అనేది మీ మనసుకు, ఆత్మకు అత్యంత శక్తినిచ్చే విషయాలలో ఒకటి. కొత్త పరిస్థితులకు అనుగుణంగా తన విధులను సర్దుబాటు చేసుకునే మానవ మెదడు యొక్క ఈ అసాధారణ సామర్థ్యాన్ని శాస్త్రీయంగా 'న్యూరోప్లాస్టిసిటీ' అంటారు. ఈ సామర్థ్యం మీ నలభైలలో ముగిసిపోదు.

సంగీతం మరియు మెదడు యొక్క మాయాజాలం.

ఒక వయోజనుడు సంగీతం నేర్చుకోవడం ప్రారంభించినప్పుడు, మెదడులోని అనేక ప్రాంతాలు ఒకేసారి ఉత్తేజితమవుతాయి. సంగీతం మెదడు యొక్క రెండు భాగాలపై ఏకకాలంలో ప్రభావం చూపుతుంది.

ఎడమ భాగం సంగీతంలోని లయ, సాహిత్యం మరియు సంఖ్యలను నియంత్రిస్తే, కుడి భాగం రాగం, స్వరాలు మరియు ఊహలను నియంత్రిస్తుంది.

సంగీతాన్ని వింటూ, సాధన చేస్తున్నప్పుడు, మెదడు కణాల మధ్య సంబంధాలు బలపడతాయి. ఇది జ్ఞాపకశక్తి మరియు ఏకాగ్రతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇది మెదడు పనితీరును పెంచి, మతిమరుపు (డిమెన్షియా) ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

గానం ధ్వని ద్వారా ధ్యానం

సంగీతానికి సంబంధించిన అత్యంత ధ్యానపూర్వక కార్యకలాపాలలో గానం ఒకటి. పాడేటప్పుడు వెలువడే ధ్వనికి లోతైన, నియంత్రిత శ్వాస అవసరం. ఇది శరీరం యొక్క 'పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ'ను ఉత్తేజపరిచి, హృదయ స్పందన రేటును సాధారణ స్థితికి తీసుకురావడానికి సహాయపడుతుంది.

మీరు పాడేటప్పుడు, కేవలం శబ్దం చేయడమే కాదు, ఆ క్షణంలో పూర్తిగా లీనమై మీ మనస్సును నియంత్రించడం నేర్చుకుంటారు. ఇదే ధ్యానం యొక్క సారాంశం. ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలలోని న్యూరోసైంటిస్టుల ప్రకారం, క్రమం తప్పకుండా పాడే వారి మెదడు తరంగాలు, ధ్యానం చేసే వారి మెదడు తరంగాలను పోలి ఉంటాయి.

ఒత్తిడి లేని జీవితం మరియు మెరుగైన నిద్ర

మధ్య వయస్సు జీవితంలో అనేక సంక్లిష్టమైన ఒత్తిళ్లను తెస్తుంది. పాడటం శరీరంలో ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ స్థాయిని తగ్గిస్తుంది. అదే సమయంలో, ఇది ఆనందాన్ని ఇచ్చే డోపమైన్‌ను, బంధాలను బలపరిచే ఆక్సిటోసిన్‌ను ప్రేరేపిస్తుంది.

ఒక శాస్త్రీయ ఆవిష్కరణ:

టొరంటో విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అధ్యయనాల ప్రకారం, నిద్రపోయే ముందు హమ్మింగ్ వంటి సాధారణ స్వర వ్యాయామాలు చేసిన పెద్దలు, కేవలం ఆరు వారాల్లోనే తమ నిద్ర నాణ్యతను 35శాతం మెరుగుపరుచుకున్నారని కనుగొనబడింది. అంతేకాకుండా, క్రమం తప్పని సాధన డయాఫ్రమ్‌ను బలపరుస్తుంది మరియు ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుంది.

ప్రియా కథ: ఒక ప్రత్యక్ష సాక్ష్యం .ఒక సంగీతకారిణిగా మరియు ఉపాధ్యాయురాలిగా నా అనుభవం నుండి ఒక కథను పంచుకోనివ్వండి. 44 ఏళ్ల ప్రియా అనే మహిళ, తీవ్రమైన పెరిమెనోపాజల్ లక్షణాలతో (నిద్రలేమి, మూడ్ స్వింగ్స్ మరియు బ్రెయిన్ ఫాగ్) బాధపడుతూ కర్ణాటక సంగీతం నేర్చుకోవడానికి నా వద్దకు వచ్చింది. కానీ కేవలం నాలుగు నెలల నిరంతర సంగీత సాధన తర్వాత, ఆమె ఆరోగ్యం మరియు మానసిక స్థితి నాటకీయంగా మెరుగుపడ్డాయి.

ఇది కేవలం ప్రియా కథ మాత్రమే కాదు. నలభై ఏళ్లు పైబడిన వారికి బోధిస్తున్నప్పుడు నేను నేర్చుకున్న ఒక విషయం ఇది: ఒక వ్యక్తి తన మధ్యవయస్సులో తన గాత్ర మాధుర్యాన్ని కనుగొన్నప్పుడు, వారు తాము పక్కనపెట్టిన తమలోని ఒక రూపాన్ని, తాము మరచిపోయిన ఒక ప్రశాంతతను, మరియు తమలోని ఒక శక్తిని కూడా తిరిగి కనుగొంటారు.

నలభై ఏళ్ల వయసులో సంగీతం నేర్చుకోవడం మొదలుపెట్టడం కేవలం ఒక హాబీ మాత్రమే కాదు. అది మెదడును ఉత్తేజపరిచి, ఒత్తిడిని తగ్గించి, జీవితాన్ని సుసంపన్నం చేసే ఒక గొప్ప ఆరోగ్య నిర్ణయం. కాబట్టి, 'ఇక చాలా ఆలస్యమైపోయింది' అని ఆలోచించకుండా, ఒక కొత్త ప్రారంభానికి ఇదే నిజానికి ఉత్తమ సమయం అని గ్రహించండి అన్నారు (భారతీయ/పాశ్చాత్య సంగీతకారిణి)రచయిత: అనిలా రవిచంద్ర.

# నాతవరం లో తెలుగుదేశం పార్టీ మహానాడు




నాతవరం ,27మే(ప్రజా జ్వాల)
నాతవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ మహానాడు సందర్భంగా నాతవరం మండలం క్లస్టర్ 5 కు సంబంధించి నాతవరం పెట్రోల్ బంక్ వద్ద ఉన్న సింగంపల్లి ఏసీ ఫంక్షన్ హాల్ నందు జరిగిన మహానాడులో పాల్గొన్న పట్టణ అధ్యక్షులు యువ నాయకులు"చింతకాయల రాజేష్".

ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్లు, మండల అనుబంద నాయకులు వందలాది సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కొత్తపేట నియోజకవర్గం టిడిపి అబ్జర్వర్ గా కన్నబాబు



గోకవరం ,27మే(ప్రజా జ్వాల)
గోకవరం క్లస్టర్ వన్ ఇన్చార్జ్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కొత్తపేట నియోజకవర్గానికి టిడిపి అబ్జర్వర్ గా నియమితులయ్యారు.కేంద్ర పార్టీ ఆదేశానుశారం కన్నబాబు బాధ్యతలను స్వీకరించి కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావును మర్యాదపరంగా కలిశారు. ఇందులో భాగంగా కొత్తపేట నియోజవర్గంలోని మహానాడు కార్యక్రమాలను కన్నబాబు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ తెలుగువాడు ఆత్మగౌరవం చాటిన పార్టీ తెలుగుదేశమేనని పేదవానికి కూడు, గూడు ,గుడ్డ నినాదంతో పార్టీ స్థాపించిన అతి తక్కువ కాలంలోనే అధికారం చేపట్టిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ ,మంత్రివర్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో యువతకు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు ఉండేలా కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్తును ముందుగా చూసే విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడని కన్నబాబు అన్నారు. జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ సారధ్యంలో జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి పదంలో ముందుకు సాగుతుందన్నారు. వీరందరి నాయకత్వంలో పనిచేయడానికి ఎంతో గర్వంగా ఉందని కన్నబాబు తెలిపారు.

# మాజీ సీఎం జగన్ ని కలిసిన జడ్పీ ఛైర్మన్ చిన్నశ్రీను, మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర. మాజీ ఎమ్మెల్యేలు.



సాలూరు,27మే(ప్రజా జ్వాల)
తాడేపల్లిలోని వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి గారు పార్టీ ముఖ్య నేతలతో బుధవారం నాడు కీలక సమావేశం నిర్వహించారు.రాష్ట్ర రాజకీయ పరిణామాలు,పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయి పరిస్థితులపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగినట్లు సమాచారం.సమావేశం అనంతరం మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి గారిని ఆయన ఛాంబర్‌లో ఉమ్మడి విజయనగరం జిల్లా నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ భేటీలో ఉమ్మడి విజయనగరం జడ్పీ ఛైర్మన్, జిల్లా వైసీపీ అధ్యక్షులు మజ్జి. శ్రీనివాసరావు(చిన్న శ్రీను) , మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర. మాజీ ఎమ్మెల్యేలు.అలజంగి.జోగారావు(పార్వతీపురం),శెట్టి.కళావతి (పాలకొండ),శంబంగి వెంకట చినఅప్పలనాయుడు (బొబ్బిలి) రెడ్డి.శాంతి (పాతపట్నం) పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ పరిస్థితులు, ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై నేతలు జగన్ గారితో చర్చించినట్లు తెలిసింది.పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల్లో వైసీపీ ప్రభావాన్ని పెంచే దిశగా నాయకత్వం సూచనలు చేసినట్లు పార్టీ వర్గాల్లో నూతన ఉద్దేశాన్ని కల్పిస్తుంది.

# పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించిన రూరల్ సీఐ రామకృష్ణ.




సాలూరు,27మే(ప్రజా జ్వాల)
.పాచిపెంట మండలం గడివలన గ్రామంలో బుధవారం నాడు రాత్రి 7గంటలకు గ్రామస్తులతో విలేజ్ విజిటింగ్ కార్యక్రమంలో భాగంగా సాలూరు రూరల్ సీఐ. పి. రామకృష్ణ పాచిపెంట ఎస్సై. ఎల్, అర్జున్ అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అని ప్రజలు గ్రామంలో అందరితో కలిసిమెలిసి స్నేహపూర్వకంగా మెలగాలని ప్రజలను, యువకులను సూచించడం జరిగింది. గ్రామంలో శాంతి రక్షణ పరిరక్షణకై పోలీసులకు సహకరించాలని సూచించాము సైబర్ క్రైమ్, ఫోక్సో చట్టాల పైన ప్రజలకు అవగాహన కల్పించాము, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించాము. ఎవరైనా అక్రమంగా మాదక ద్రవ్యాలు కలిగి ఉన్న అక్రమ రవాణా చేసిన ఎడల సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వ్యక్తులను గోప్యంగా ఉంచబడునని సూచించడం జరిగింది. మరియు రోడ్డు భద్రత పై ప్రజలకు పలు సూచనలు సలహాలను తెలియజేయడం జరిగిందని. సిఐ రామకృష్ణ. ఎస్సై అర్జున్ ఈ సందర్భంగా స్థానిక విలేకరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువత మహిళలు పాల్గొన్నారు.

# కనుల పండుగగా మహానాడు..

## ముఖ్య అతిథిగా పాల్గొన్న కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్



గోకవరం ,27మే(ప్రజా జ్వాల)
మహానాడు అంటే తెలుగు ప్రజలకు ఒక ప్రత్యేక పండుగని, అటువంటి మహానాడును ఎప్పుడూ మహా జాతరను తలపించే విధంగా తెలుగు ప్రజలు జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని కాకినాడ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. గోకవరం మండలం కృష్ణునిపాలెంలో క్లస్టర్ ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు వేడుకలలో ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ కు పూలమాలలతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఈసారి మహానాడు సరికొత్తగా హైబ్రిడ్ విధానంలో అత్యంత వైభవంగా సాంకేతికతను జోడించి డిజిటల్ పద్ధతిలో కోట్లాదిమందిని ఏకం చేస్తూ నిర్వహించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఆఫ్ లైన్ లో అయినా ఆన్ లైన్ లో అయినా మహానాడు ఎప్పుడూ మహా మాస్ జాతరేనని నవీన్ అన్నారు. తెలుగుదేశంలో ప్రతి కార్యకర్త నాయకుడేనని నవీన్ అన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వంలో జగ్గంపేట నియోజవర్గం అభివృద్ధికి నోచుకోలేదని ప్రస్తుత శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అమరావతిలో ప్రతి ఆఫీసు చుట్టూ తిరుగుతూ నిధులు మంజూరు అయ్యేవిధంగా రాత్రనకా పగలనకా శ్రమిస్తుంటే , కొంతమంది ఓర్వలేక అవాకులు చవాకులు పేలుతున్నారని, అది మంచి పద్ధతి కాదని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి నియోజవర్గ స్థాయి నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం జయప్రదం చేయండి, సిఐటియు



అచ్యుతాపురం ,27మే(ప్రజా జ్వాల)

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడక గ్రామాల ఈ నెల మే 30 సిఐటియు ఆవిర్భావ దినోత్సవశీ సందర్భంగా పూడిమడక సచివాలయం వద్ద ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండి ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నాము దీనిలో ప్రజలంతా వినియోగించుకోవాలి ఈ వైద్య శిబరానికి విశాఖపట్నం నుంచి ప్రముఖ వైద్యులు వస్తున్నారు వైద్య శిబిరం కరపత్రాలు విడుదల చేయడం జరిగింది .ఈ సందర్భంగా వైద్య శిబిరం లో జ్వరం ,పక్షవాతం, ఒళ్ళు నొప్పులు, దగ్గు ,గ్యాస్ ట్రిక్కు, చర్మ వ్యాధులు, బిపి ,షుగర్, అంటూ వ్యాధులకు మందులు పంపిణీ చేసి, ఈసీజీ ,నేత్ర పరీక్ష ,స్త్రీలకు గర్భాశయ ముకద్వారా క్యాన్సర్ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము, మండల కన్వీనర్ కూండ్రపు సోమునాయుడు, మత్స్య కార్మిక సంఘం నాయకులు చేపల తాతయ్య, కృష్ణ, చౌడిపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# 11 క్లస్టర్లలో ఘనంగా తెలుగుదేశం మహానాడు ఎమ్మెల్యే విజయ్ చంద్ర.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి. - పార్టీ కోసం కష్టపడిన వారికే పదవులు.

పార్వతీపురం,27మే(ప్రజా జ్వాల) .





పార్వతీపురం:తెలుగుదేశం పార్టీకి ప్రతిష్టాత్మకమైన మహానాడు-2026.వేడుకలను.పార్వతీపురం.నియోజకవర్గంలోని 11 క్లస్టర్లలో అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు. పార్వతీపురం. బలిజిపేట. బర్లి. లో జరిగిన మహానాడు కార్యక్రమాలను పార్టీ పరిశీలకుడు కోరాడ రాజబాబుతో కలిసి ప్రారంభించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని మహానాడు వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలుగు జాతికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన మహత్తర సందర్భంగా మహానాడును అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు పొదుపు చర్యల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్లలో మహానాడు వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. పార్వతీపురం నియోజకవర్గంలోని 11 క్లస్టర్లలో ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణుల సమక్షంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాలు కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమాలు పార్టీ కార్యకర్తలకు మరింత స్ఫూర్తినిస్తూ, భవిష్యత్ కార్యాచరణకు మార్గనిర్దేశం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ.మరియు రూరల్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పా లుగున్నారు.

# మహానాడు ఏర్పాట్లు పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు







ఆలమూరు ,27మే(ఉత్తరప్రభ)

తెలుగు దేశం పార్టీ మహానాడు ఏర్పాట్లు పరిశీలిస్తున్న డిసి చైర్మన్ మెర్ల గోపాలస్వామి, టీడీపీ నాయకులు సకుమాళ్ళ ఆది పట్టాభిరామన్న, నాగిరెడ్డి వెంకట రత్నం, మరియు కార్యకర్తలు

# చింతూరులో అత్యంత ఘనంగా 'మహానాడు'.. రికార్డు స్థాయిలో తరలివచ్చిన కార్యకర్తలు

## జేకే ట్రస్ట్ ఆవరణలో డిజిటల్ స్క్రీన్‌పై ప్రత్యక్ష ప్రసారం

చింతూరు,27మే(ప్రజా జ్వాల)



చింతూరు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు.చింతూరు మండల పార్టీ అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జ్ ఓ నర్సింహారావు నిమ్మలగూడెంలోని జెకె (జేకే ) ట్రస్ట్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మహానాడు మహోత్సవానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి రికార్డు స్థాయిలో సుమారు 650 మందికి పైగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా తరలివచ్చారు. కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలకు డిజిటల్ పద్ధతిలో ఆన్‌లైన్ హాజరు నమోదు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన పెద్ద డిజిటల్ స్క్రీన్‌పై మహానాడు ఆన్‌లైన్ ప్రత్యక్ష ప్రసారాలను, అధినాయకత్వ ప్రసంగాలను నాయకులు, కార్యకర్తలు ఎంతో శ్రద్ధగా వీక్షించి, విన్నారు. కార్యకర్తల భారీ రాకతో ఆడిటోరియం ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది.

కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలకు ఉదయం నుండి ఎండ తీవ్రత దృష్ట్యా దాహార్తిని తీర్చడానికి నిరంతరాయంగా మజ్జిగ పంపిణీ చేశారు.

అనంతరం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో

హాజరైన ప్రతి ఒక్కరికీ ఘనంగా తేనెటివిందు, భోజన వసతి సౌకర్యాలు కల్పించారు.

ఈ మహానాడు కార్యక్రమంలో చింతూరు మాజీ మండల అధ్యక్షులు చింతూరు మండల ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు, వివిధ గ్రామాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జిలు,బూత్ ఇంచార్జిలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# డిజిటల్ మహానాడుతో తెదేపా శ్రేణుల్లో ఉత్సాహం...



## ఈవీ వాహనంపై మహానాడుకు తరలివచ్చిన ఎమ్మెల్యే

## 6 క్లస్టర్ మహానాడుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...

## నియోజకవర్గం లో 10 కస్టర్ లో డిజిటల్ మహానాడు నిర్వహణ

కొత్తపేట ,27మే(ప్రజా జ్వాల)

కొత్తపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ 44వ మహానాడును డిజిటల్ విధానంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా క్లస్టర్ల వారీగా జరుగుతున్న ఈ మహానాడులో భాగంగా కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని 10 క్లస్టర్లలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

మహానాడు కార్యక్రమాలకు ప్రాధాన్యతను చాటిచెప్పేలా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈవీ వాహనంపై వాడపాలెంలోని తన నివాసం నుంచి బయలుదేరి కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన 6వ క్లస్టర్ సమావేశానికి చేరుకున్నారు. అక్కడ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహానాడు రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమం ప్రారంభంలో పార్టీ గీతాన్ని ఆలపిస్తూ కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపారు.

మహానాడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టీడీపీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలకు ఎన్టీఆర్ అందించిన ప్రేరణను గుర్తు చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తే టీడీపీకి అసలైన బలం అని అన్నారు.

ఎల్‌ఈడి స్క్రీన్‌ల ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రసంగాలను కార్యకర్తలతో కలిసి వీక్షించిన ఎమ్మెల్యే, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సమర్థంగా పనిచేస్తోందన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని వివరించారు.

మీడియాతో మాట్లాడిన ఆయన, ఇంధన పొదుపు మరియు సాంకేతిక వినియోగాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈసారి మహానాడును డిజిటల్ రూపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు క్లస్టర్ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రామ స్థాయి కార్యకర్తల్లోనూ పాల్గొనాలనే ఆసక్తి పెరిగిందన్నారు.

తాను తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తగా కొనసాగుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసే అవకాశం పొందడం గర్వంగా ఉందన్నారు. ప్రజల ఆశీర్వాదం, పార్టీ నాయకత్వం నమ్మకం వల్లే ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు.

మహానాడు కేవలం రాజకీయ సమావేశం మాత్రమే కాదని, పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చర్చించే మహా వేదిక అని ఎమ్మెల్యే అన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలబడటం టీడీపీ ప్రత్యేకత అని స్పష్టం చేశారు.





అనంతరం ఆవిడి శ్యామల గార్డెన్‌లో నిర్వహించిన 8వ క్లస్టర్ మహానాడు, వానపల్లి సొసైటీలో జరిగిన 7వ క్లస్టర్ సమావేశాల్లో కూడా పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. “స్త్రీ శక్తి” అంశాన్ని ప్రధాన థీమ్‌గా తీసుకుని నిర్వహించిన కార్యక్రమాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. మహిళా సాధికారతకు టీడీపీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

మహానాడు వేడుకలతో కొత్తపేట నియోజకవర్గంలో టీడీపీ శ్రేణుల్లో పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ భవిష్యత్ విజయాలకు కార్యకర్తల సమిష్టి కృషి ఎంతో అవసరమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. కార్యక్రమం రాష్ట్ర బీసీ వెల్ఫేర్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం దేవరపల్లి ,గోపాలపురం,రావులపాలెం, ర్యాలీ గ్రామంలో జరిగిన మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు... అదేవిధంగా రావులపాలెం లో జరిగిన మహానాడు లో అమలాపురం ఎంపి గంటి హరీష్ మధుర్ పాల్గొన్నారు...

నియోజకవర్గం లో నాలుగు మండలలో 10 కస్టర్ లో డిజిటల్ మహానాడు నిర్వహించరు..

PRAJAJWALA Te ugu Dai y Printed, Pub ished and owned by APPIKONDA BHASKARA RAO, D . NO . 37 - 6 - 55 / 5 , SATYANAGARM , MANCHU KONDAGARDENS, MURALINAGAR EAST, VISAKHAPATNAM - 530 007. ANDHRAPRADESH. Pub ished at D . NO . 37“- 6 - 55 / 5 , SATYANAGARM , MANCHU KONDAGARDENS, MURALINAGAR EAST, VISAKHAPATNAM - 530 007. ANDHRAPRADESH.and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Visakhapatnam-531 021. Editor : APPIKONDAVENKATANAGAKANAKA“BHAVANI , D . NO . 37 - 6 - 55 / 5 , SATYANAGARM , MANCHU KONDAGARDENS, MURALINAGAR EAST, VISAKHAPATNAM - 530 007. ANDHRAPRADESH.. RNI.NO.APTEL/2010/33400, Ce :9494185853 E-mai : Prajajwa ate ugudai y@gmai .com